

ఆంధ్రప్రభ - వంగూరి ఫౌండేషన్ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల కథల పోటీలో 5000 రూపాయలు బహుమతి పొందిన కథ 2

# హోమ్‌సిక్‌నెస్

- పి.వి. భగవతి

న్యూయార్క్ నగరం. జనవరి నెల కావడంతో మంచు, చలి విపరీతంగా ఉంది. ఉదయం తొమ్మిది దాటుతోంది. అమ్మ వాళ్లతో అప్పుడే ఫోనులో మాట్లాడి పెట్టాను. అమ్మ, నాన్న మా పిన్ని కూతురి పెళ్లికి హైదరాబాద్ వెళ్లి ఆ రోజే వచ్చారు. పెళ్లి కబుర్లన్నీ చెపుతుంటే వింటూ పని చేసుకున్నాను.

మా వారు రోజు ఉదయం ఎనిమిదికంతా పిల్లలిద్దరినీ తీసుకుని స్కూలు దగ్గర దించి తను ఆఫీసుకి వెళతారు. నాకు సోమ-బుధ-శుక్రవారాల్లో ఆఫీసు ఉంటుంది. పార్ట్ టైమ్ అన్నమాట. అది కూడా మధ్యాహ్నం రెండుకి వచ్చేస్తాను. మూడు దాటాక రోజూ వెళ్లి పిల్లల్ని స్కూలు నుంచీ తీసుకురావాలి. ఇది కొన్నాళ్లగా మా రొటీన్. ఈ రోజు మంగళవారం నేను ఇంట్లోనే ఉన్నాను.

నేను మా వారు అమెరికా వచ్చి స్థిరపడి పది సంవత్సరాలు దాటుతోంది. ఇక్కడి లైఫ్ స్టయిల్‌కి అలవాటు పడిపోయాము అని యెవరైనా అంటే అలవాటు పడటానికి అలవాటు పడ్డారేమో అనిపిస్తుంది. అవకాశం దొరికితే ఇండియా వెళ్లిపోవాలి అని అనుకునేవాళ్లు చాలా మంది ఉంటారు. అలాంటి వాళ్లలో మేము ఒకల్లం. నా ఇద్దరు పిల్లలు ఇక్కడే పుట్టారు. అమ్మవాళ్లు, అత్తగారు వాళ్లు వచ్చి వెళుతున్నారు. వింటర్ సెలవులకి మేము ఇండియా వెళ్లి వచ్చాము. యెన్నేళ్లయినా, ఇండియా వెళ్లి వచ్చిన ప్రతీసారి కొన్నాళ్లు హోమ్ సిక్ అవడం మామూలే. ఆయన, పిల్లలు

రొటీన్‌లో పడి పోయారు. నాకు మాత్రం ఇంకా బెంగ గానే ఉంది. ఇక్కడ మాకు చాల మంది స్నేహితులున్నారు. ప్రతి నెలా యేదో సాకున అందరం కలుస్తూనే ఉంటాము. మా దగ్గరి బంధువులు కూడా ఇక్కడ ఉన్నారు కానీ మా ఊర్లో కాదు. అస్సలు టైము ఉండటం అన్నది లేదు. ఇండియాలో కూడా ఇంతకన్నా మెకానికల్ గానే ఉన్నాయి వాళ్ల దిన చర్యలు. కానీ యెప్పటికప్పుడు వాళ్లకి ఒక 'బ్రేక్' దొరుకుతూ ఉంటుంది. పేరెంట్స్‌ని కలవడము, కజిన్స్ పెళ్లిళ్లు, బంధువుల ఇళ్లలో ఏవో ఫంక్షన్‌లు...ఇలా యేదో ఒకటి. అన్నిటికీ దూరంగా ఇక్కడ ఉండిపోయామనే భావన నాలో, మా వారిలో చాలా కాలంగా మొదలయింది. ఇక్కడ 'సిటిజన్ షిప్' వచ్చాకే ఇండియాకి తిరిగి వెళ్లడం అని మా వారు అంటారు (ఇండియా వెళ్లి పోవాలనుకున్నప్పుడు ఇక్కడ పౌరహక్కు మాత్రం ఎందుకు? ఇన్నేళ్లు ఉన్నందుకు యేదో సాధించామన్న తృప్తి కోసమా...ఇండియాలో ఇమడ లేకపోతే వెనక్కు రావడానికా...నాకు కూడా తెలీదు). దీనికి సంబంధించిన సన్నాహాలు కూడా చేసుకుంటున్నాం.

ఫోన్లు, ఇంటర్ నెట్‌లు...అసలు సెల్ ఫోన్లల్లోనే ఇంటర్ నెట్‌లు వచ్చేసి టైము పరిగెడు తోందా...టైముతో మనమే పరిగెడుతున్నామా అన్నట్టు సాగుతున్నాయి రోజులు. అసలు ఫోన్లే లేకుండా మా అమ్మా వాళ్ల కాలంలో యెలా గడిచాయి రోజులు అని మా చిన్న తనంలో నేను యెన్నో సార్లు అనుకునేదాన్ని. గత పదిహేనేళ్లలో మా కళ్ల ముందు జరుగుతున్న మార్పులతో చూస్తే మా చిన్నతనంలో సెల్‌ఫోన్ అనేది మా కలలో కూడా ఊహించనిది అంటే మా పిల్లలు ఇంకెంత ఆశ్చర్యపోతారో. ప్రపంచ నలు మూలలో జరిగేది అనుక్షణం మనకు తెలియడం అవసరమా...అనవసరమైన ఆందోళనా? క్షణం ఆలస్యం లేకుండా పనులు జరిగిపోవడానికి ఈ టెక్నాలజి యెంతయునా ఉపయోగమనే చెప్పాలి. మరి మా కాలంలో పనులు సాగలేదా??? ఇలాంటివి లేకపోవడం వల్ల ఉప యోగం మాట అటుంచి నష్టపోయామా??

అమ్మ చెప్పిన పెళ్లి కబుర్లే వస్తున్నాయి. ఆలోచనలు గత స్మృతులలోకి వెళ్లిపోయాయి. పదిహేనేళ్ల క్రితం జరిగిన సంఘటనలు గుర్తు రాసాగాయి.

గోదావరి ఎక్స్ ప్రెస్ విశాఖపట్నం దాటి పది నిమిషాలు అయింది. నెమ్మదిగా స్పీడు అందుకున్న రైలు లయబద్ధంగా ముందుకు దూసుకెళుతోంది. ట్రైనులో ఒంటరిగా ప్రయాణం చేయడం బాగా అలవాటున్న నాకు ఈ రోజు అమ్మ, నాన్న, తమ్ముడుతో ఉన్నా కూడా ఎందుకో చాలా ఇబ్బందిగా ఉండి ఏవో ఆలోచనలలోకి జారిపోయాను. "రమ్యా..."అమ్మ అప్పటికే నన్ను పిలవడం అది మూడోసారి అనుకుంటా, పరధ్యానంగా ఉన్న నేను ఉలిక్కిపడి చూసాను. ట్రైను కోసం యేవో తినుబండారాలు తెచ్చినట్టుంది. తీసి ఇస్తోంది. "వద్దమ్మ..."అంటూ ప్లాట్ ఫామ్ మీద కొన్న వార పత్రిక తీసి తిరగేయసాగాను. కాని దృష్టి మళ్లీ నిలవలేదు. ట్రైను కదులుతుంటే సంజయ్ చూసిన చూపే పదేపదే గుర్తుకొస్తోంది. సాయంత్రం మేము స్టేషన్‌కి బయలుదేరుతుంటే సంజయ్ వాళ్ల కారు తీసుకొచ్చి తను పని ఉండి బయటకి వెళ్లుతున్నాడని, మమ్మల్ని స్టేషన్‌లో దిగబెడతానని వచ్చాడు. తనకి యే పని లేదని, కాసేపు నాతో గడపటానికే వస్తున్నాడని నాకు అర్థం అయింది. ట్రైను కదిలే ఆఖరి నిమిషం వరకు యేదో చెప్పాలని ప్రయత్నిస్తూనే ఉన్నాడు. అప్పుడు అతని కళ్లలో కనపడిన ఆ అపురూప మైన భావం మరచిపోలేకపోతున్నా. ఊరు నుంచి రాగానే నేనే అన్నీ వివరంగా మాట్లాడేయాలి అని అనుకుని తిరిగి పుస్తకం చదవడం మొదలుపెట్టాను.

టి.టి. వచ్చాడు టికెట్టులో నా వయస్సు 21కి బదులు 12 అని పడింది. కాస్త హడావిడి చేసే అన్నిటికి టిక్కులు పెట్టుకునివెళ్లాడు. అమ్మ తెచ్చిన చపాతీ, కూర తిని, రేపు హైదరాబాదులో దిగాక మా ప్రోగ్రామ్ గురించి మాట్లాడుకుని, ఎవరి బర్తుల్లో వాళ్లం పడుకున్నాం.

మళ్లీ సంజయ్ గుర్తు వచ్చాడు. ఆలోచనలు గతంలోకి పరిగెట్టాయి. టికట్టులో పడి నట్టు నాకు అప్పుడు పన్నేండుళ్లు. స్కూలు బస్సు కోసం మా కాలనీ పిల్లలందరం బస్ స్టాపులో ఎదురుచూస్తున్నాం. నా కళ్లు మాత్రం ఎడమ పక్క సందు మీదనే ఉన్నాయి. ఇంతలో బస్సు రానే వచ్చింది. ఎంతో నిరాశగా బస్సు ఎక్కబోతున్న నాకు సందు చివర పరిగెత్తుతూ సంజయ్ కనపడ్డాడు. ఆఖరి సెకనులో ఎక్కేసాడు. నన్ను గమ నించను కూడా లేదు. ఆ అబ్బాయితో స్నేహం చేయాలని నాకు ఎంతో ఉండేది. కానీ తన దృష్టిలో నేను ఎప్పుడూ పడలేదు. ఇలాంటి ఎన్నో సంఘటనల వల్ల చిన్నతనంలో స్నేహం చేయాలనే కోరిక కొన్నాళ్లకి ఆ అబ్బాయి మీద కుతూహలంగా మారి, యుక్త వయస్సు వచ్చే సరికి ఆకర్షణ అయింది.

అన్నేళ్లుగా ఒకే కాలనీలో ఉంటున్నాం, స్కూలుకి ఒకే బస్సులో వెళ్లి వస్తున్నా, మా రెండు కుటుంబాలకి బాగానే స్నేహం ఉన్నా, తన రిజర్వుడు మనస్తత్వం వల్ లముఖ పరిచయం తప్ప నేరుగా ఎప్పుడూ మాట్లాడలేదు మేము. నాకు పదహారేళ్ల వయస్సు అప్పుడు మొట్టమొదటి సారిగా సంజయ్ నాతో మాట్లాడాడు. తను నా కన్నా వయస్సులో, తరగతిలో కూడా ఒక సంవత్సరం పెద్ద. నా పుస్తకం కావలసి వచ్చి మా ఇంటికి వచ్చాడు. పుస్తకం తీసుకుని వెళ్లిపోతుంటే నేనే మాట కదిపి పరీక్షలు, ఎంసెట్ అని కాసేపు మాట్లాడాను. కొన్నాళ్ల పాటు చదువు గురించే అయినా మాటలు సాగాయి. తను ఇంజనీరింగ్‌లో చేరాడు. తరువాతి సంవత్సరం నేను డిగ్రీలో చేరాక ఆ మాత్రం మాటలు కూడా బంద్.

నేను డిగ్రీ రెండో సంవత్సరంలో ఉన్నప్పుడు ఒకసారి మా కాలనీలో ఒక అమ్మాయికి పెళ్లి కుదిరింది. కాలనీ వాళ్లంతా పెళ్లికి కలిసి వెళుతున్నాం. ఆ రోజు నాన్నగారు ఊర్లో లేరు. నేను, మా తమ్ముడు చందు కూడా బయలుదేరాము. ఆఖరి క్షణంలో నాన్న గారు ఫోను చేస్తారని గుర్తుకొచ్చి నేను ఆగిపోయాను. అందరితో పాటు సంజయ్ వాళ్ల అమ్మగారు కూడా వెళుతూ నా దగ్గర వాళ్ల ఇంటి తాళాలు ఇచ్చారు...సంజయ్ వస్తే ఇవ్వమని. అంతా వెళ్లాక నేను ఒక్కతినీ ఉన్నప్పుడు సంజయ్ వస్తాడు అనే సరికి చాలా కంగారుగా, ఆత్రుతగా అనిపించింది. మంచి బట్టలే వేసుకున్నా కదా అని నన్ను నేను చూసుకుంటే గానీ గుర్తు రాలేదు...నేను కూడా పెళ్లికి అని చీర కట్టుకుని తయారయ్యాక కదా వెళ్లడం మానేసాను అని. కట్టుకున్న చందనం రంగు మైసూర్ సిల్క్ చీర, జాకెట్టు, మెడకి, చెవులకి, చేతులకి వేసుకున్న చాలా లైట్ వెయిట్ ఎమరాల్డ్ సెట్ ఇవన్నీ పరిశీలిస్తుండగానే కాలింగ్ బెల్ మోగింది. సర్దుకుని తలుపు తీసాను. ఎదురుగా కాస్త అటు తిరిగి, నడుము మీద ఒక చేయి వేసుకుని నిలబడి సంజయ్ ఉన్నాడు. తలుపు తీయగానే "తాళాలు..."అంటే అడగబోయి నన్ను చూసి

ఆగిపోయాడు. ఒక్కక్షణం మా ఇద్దరి కళ్లు కలుసుకున్నాయి. నేను ముందు తేరుకుని లోపలికి రమ్మని జరిగి దారి ఇచ్చాను. ఏమనుకున్నాడో...వచ్చి సోఫాలో కూర్చు న్నాడు. నేను వెళ్లి మంచినీళ్లు తెచ్చి ఇచ్చి, తాళాలు టీపాయ్ మీద పెట్టి ఎదురుగా కూర్చున్నాను.

నిత్యం నా ఆలోచనల్లో ఉండి నన్ను ఎంతగానో ఆకర్షిస్తున్న ఈ అబ్బాయితో ఏడేళ్ల పరిచయంలో గట్టిగా మాట్లాడిన సందర్భాలు నాలుగు-అయిదు కన్నా లేవు. మా ఇంటికి వాళ్ల కుటుంబంతో వచ్చినప్పుడు చందుతో మాట్లాడటం, లేదా టి.వి చూడటం...మేము వాళ్లింటికి వెళితే మా అమ్మా వాళ్లని పలకరించి, నన్ను చూసి నవ్వి, నవ్వనట్టు వెళ్లిపోయే సంజయ్‌తో నా చేత మనస్సు స్నేహాన్ని మించి మరేదో కోరుకుంటోందని ఎలా చెప్పడం?

"మౌనమే నీ భాష" అన్నట్టు నేను చెప్పాలనుకున్న మాట తనకి అర్థం అయినట్టే ఉంది. ఆ తర్వాత మా ఇద్దరి మధ్య చనువు బాగా పెరిగింది. ఆ రోజు నేను ఎందుకు ఏడ్చానో తను నన్ను అడగలేదు. నాతో మాత్రం చాలా ఇష్టంగా ఉండేవాడు. కాలనీలో ఫ్రెండ్స్ అందరం సినిమాలకి, పిక్నిక్‌లకి వెళ్లడం. అలా వెళ్లినప్పుడల్లా మా ఇద్దరి మధ్య కెమెస్ట్రీ లాంటిది జరగడంతోనే మరో సంవత్సరం గడిచింది.

తను ఎదురుగా ఉన్నా మళ్లీ తన గురించే ఆలోచిస్తున్న నేను తాళాల చప్పుడుకి ఈ లోకంలోకి వచ్చాను. సంజయ్ ''వెళ్లొస్తా...'' అంటూ లేచాడు. తను అలా వెళ్లి పోతుంటే నా మనస్సులో బాధ, అలజడి కంగారు అన్నీ కలసి కళ్లల్లో నీళ్లు వచ్చే సాయి. వెళ్లబోతున్న వాడల్లా నేను ఉన్నట్టుండి కళ్ల నీళ్లు పెడుతుంటే ఏమీ అర్థంకాక, ''రమ్యా...'' అన్నాడు. ఏమైంది అని అడగబోయాడనుకుంటా... ఇన్నేళ్ల మా పరిచయంలో తన నోటి నుండి నా పేరు వినడం మొదటి సారి...తట్టుకోలేకపోయాను. ఒక్క ఉదుటున వెళ్లి తనని గట్టిగా వాటేసుకుని ఏడిచేసాను. ఎంతో కాలంగా అతనంటే ఉన్న కుతూహలం, ఆకర్షణ, అభిమానం కలిసి కన్నీళ్లై వచ్చేస్తున్నాయి. నా ఈ చర్యకి తను ఎలా రియాక్ట్ అయ్యాడో నేను గమనించలేదు. నా ఉద్వేగం తగ్గేసరికి అతని చేయి నా తల మీద ఉంది. ''ఆర్ యు ఒకే...'' అంటున్నాడు. నేను తెలివి తెచ్చుకుని సరిగ్గా జరిగి నిలబడ్డాను. అదే సమయంలో అతని పెదవులు నా నుదిటిని తాకి తాకనట్లు తగిలి విడిపోయాయి.

ఉన్నట్టుండి ఫోను రింగు మొదలయింది. నాన్నగారేమో అంటూ ఫోను వైపు వెళు తుండగా సంజయ్ కూడా లేచి వెళుతూ నా దగ్గరికి వచ్చి నా తల మీద చేత్తో తట్టి వెళ్లి పోయాడు.

''మౌనమే నీ భాష'' అన్నట్టు నేను చెప్పాలనుకున్న మాట తనకి అర్థం అయినట్టే ఉంది. ఆ తర్వాత మా ఇద్దరి మధ్య చనువు బాగా పెరిగింది. ఆ రోజు నేను ఎందుకు ఏడ్చానో తను నన్ను అడగలేదు. నాతో మాత్రం చాలా ఇష్టంగా ఉండేవాడు. కాలనీలో ఫ్రెండ్స్ అందరం సినిమాలకి, పిక్నిక్‌లకి వెళ్లడం...అలా వెళ్లినప్పుడల్లా మా ఇద్దరి మధ్య కెమెస్ట్రీ లాంటిది జరగడంతోనే మరో సంవత్సరం గడిచింది. ఈ గత సంవత్సరంలో నాకు ఒక్కటి మాత్రమే పూర్తిగా అర్థం అయింది...సంజయ్‌తో ప్రేమలో పడిపోయానని, అతనితో జీవితాంతం సంతోషంగా గడపగలనని. తను మనస్సు విప్పి తన నిర్ణయం చెప్పే రోజు కోసం ఎదురుచూస్తున్నా.

ఇంతలో హైదరాబాదులో ఉన్న మా పెద్దమామయ్య కూతురికి పెళ్లి కుదిరింది. అమెరికా సంబంధం అని, వారంలో పెళ్లి చేసేయమన్నారని, వెంటనే బయలుదేరి రమ్మని కబురు వస్తే వెళుతున్నాం.

ఆలోచనల్లో ఉన్న నాకు విజయవాడలోరైలు ఆగితే ఆ హడావిడికి తెలివి వచ్చింది. టైము పన్నెండు కావస్తోంది. మా ఊరు చేరగానే నా నిర్ణయం చెప్పేయాలి అని ధృడ నిశ్చయానికి మరోసారి వచ్చి నెమ్మదిగా నిద్రలోకి జారుకున్నా.

తెల్లవారి సికిందరాబాద్‌లో దిగి మా చిన్న మామయ్య రాగా ఆయన వెంట పెళ్లి ఇంటికి వెళ్లాము. అప్పటికే మా ఇద్దరు పిన్నుల కుటుంబాలు, చిన్న మామయ్య కుటుంబం వచ్చి ఉన్నారు. పేరుకి కజిన్స్ అయినా, సొంత అక్కచెల్లెళ్లంత చనువు ఉంది మా మధ్య. ఈ తర్వాత నాలుగు రోజులు సంజయ్ కూడా గుర్తురానంత హడా విడిగా గడిచింది. పెళ్లి అవగానే పెళ్లి కూతురు మధు వాళ్ల అత్తవారింటికి వెళ్లిపో యింది. మా తిరుగు ప్రయాణం మరో రెండు రోజుల్లో ఉంది.

మధు తర్వాత వరుసలో పెళ్లికి నాదే నెక్స్ట్ నంబరు. ఈ పెళ్లిలో నాకు రెండు, మూడు మంచి సంబంధాలు వచ్చాయిట, ఇంకా అంతా చేరి ఒకటే హడావిడి. పెద మామయ్య ఒక అడుగు ముందుకు వేసి ఈ రెండు రోజుల్లోనే నాకు పెళ్లిచూపులు ఏర్పాటు చేద్దాం అన్నారు. నాకు గుండెల్లో రాయి పడింది. సంజయ్‌తో ఇంతవరకు మాట్లాడకపోవడం ఎంత పొరబాటో ఇప్పుడు అర్థం అయింది. నా చదువు పూర్త యింది. ఇప్పుడు ఏ కారణం చెప్పి పెళ్లిచూపులు వద్దనాలి? అప్పటికి నాన్న గారితో అన్నాను...ముక్కు, మొహం తెలీకుండా ఉన్నట్టుండి పెళ్లిచూపులేంటి అని. అప్పుడు పేల్చారు అసలు బాంబు. ఈ సంబంధం మేము వైజాగ్‌లో ఉండగానే తెలిసిందట. అబ్బాయి మా చిన్న మామయ్య అత్తవారి బంధువట. హైదరాబాదులోనే మంచి ఉద్యోగంలో ఉన్నాడట. వాళ్ల కుటుంబ వివరాలతోబాటు గోత్ర, నక్షత్రాలు కూడా తెలుసుకున్నారట. ఆ అబ్బాయి మొన్న మధు పెళ్లికి కూడా వచ్చాడట. అబ్బాయి బావుంటే అప్పుడు నాకు చెపుదామనుకున్నారంట, నాకు మతిపోయినట్టయింది. ఈ విషయాలన్నీ మా ఊర్లోనే మాట్లాడుకున్నారు అమ్మవాళ్లు. మా కుటుంబానికి చాలా సన్నిహితులయిన సంజయ్ వాళ్లకి కూడా చెప్పారేమోనని హఠాత్తుగా నాకనుమానం వేసింది. కాస్త మాటలు జోడించి తెలివిగా అడిగేసాను. నా అనుమానం ఆధారం లేనిది కాదు. ఈ సంగతులన్నీ సంజయ్ వాళ్ల అమ్మగారికి చెప్పిందట అమ్మ. సంజయ్ ఎందుకు కంగారుగా స్టేషన్‌కు వచ్చాడో నాకు అప్పుడు స్పష్టమయింది. ఒక్కసారిగా ఏడుపు వచ్చేసింది. ఇవన్నీ నాకు తెలీదు అని తనకి ఎలా చెప్పడం? అసలు ఇప్పుడు ఏమి చేయడం? పోనీ నాన్నగారితో సంజయ్ మీద నా అభిప్రాయం చెప్పేస్తే మంచిదేమో అనిపించింది. కానీ మా కుటుంబాలకి మంచి స్నేహం ఉండటంతో బాటు నాన్నగారు, సంజయ్ వాళ్ల అమ్మగారు ఒకేచోట పనిచేస్తారు. సంజయ్‌తో మాట్లాడాక స్పష్టమయిన నిర్ణయంతో నాన్నగారికి చెప్పాలి తప్ప తొందర పడితే మా కుటుంబాల మధ్య స్నేహం పాడవ్వచ్చు.

ఇవే ఆలోచనలతో రాత్రంతా నిద్ర రాలేదు. తెల్లవారుతుండగా మగతగా పడుకున్నా. పొద్దున్న కాఫీలతోనే నా పెళ్లి చూపుల విషయం మొదలయింది. నాన్నగారు మాత్రం ఇంటిలో ఫార్మల్‌గా చూపులు వద్దని, పిల్లలు ఇబ్బంది పడతారని, బయటే ఎక్కడయినా కలిసి మాట్లాడుకునేట్టు యేర్పాటు చేద్దాం అని స్పష్టంగా చెప్పేసారు. నేను కాస్త ఊపిరి పీల్చుకున్నాను. కానీ అలా బయట కలవటం వెంటనే కుదరలేదు. మరో నాలుగు రోజుల్లో చిన్నత్త పుట్టింట్లో ఒక ఫంక్షన్‌లో కలవడానికి యేర్పాటు చేసారు. మా ప్రయాణం మరో వారానికి వాయిదా పడింది. చందు మాత్రం కాలేజీ పోతుందని వెళ్లిపోయాడు. కచ్చితంగా ఈ విషయాలన్నీ సంజయ్ వాళ్లకి చెపుతాడు. నా బాధ రోజురోజుకీ ఎక్కువవసాగింది. త్వరగా ఈ గొడవ ముగిసి మా ఊరు వెళ్లిపోతే బావుండు అని అనుకోసాగాను.

నెమ్మదిగా నా పెళ్లి చూపుల రోజు రానే వచ్చింది. మా అత్తలిద్దరు నేను కట్టుకో వలసిన చీర, అలంకారం మీద పడ్డారు. నేను ఎవరి మాట వినకుండా చుడీదార్ వేసుకుని బయలుదేరాను. మాచిన్న చెల్లెలి కొడుకుది మొదటి సంవత్సరం పుట్టినరోజు ఫంక్షన్ ట్విన్ సిటీస్‌లో అత్యాధునికంగా ఉన్న ఫైవ్ స్టార్ హోటల్‌లో జరుగుతున్నది. మేము అక్కడికి చేరిన కాసేపటికి చిన్నత్త అమ్మనాన్నగారిని తీసుకెళ్లి ఎవరికో పరిచయం చేస్తోంది. దూరంగా నిలుచున్న నన్ను కూడా రమ్మని సైగ చేస్తే నేను అటు వెళ్లాను. ఇంతలో వాళ్లబ్బాయిని పిలిచి 'రాజీవ్' అని పరిచయం చేసారు. నాకు వచ్చిన సంబంధం అదేనని అర్థం అయింది. కాసేపు మాట్లాడాక రాజీవ్ నన్ను ఉద్దేశించి "రండి... నా ఫ్రెండ్స్‌ని పరిచయం చేస్తాను..." అన్నాడు. నాన్నగారు వాళ్లు వెళ్లమనడంతో అతనితో నడిచి వెళ్లాను. అక్కడ ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. వాళ్లందరినీ నాకు పరిచయం చేసాడు. వాళ్లలో ఒక అబ్బాయి, అమ్మాయి జంట అనుకుంటా...ఇప్పుడే వస్తామని చెప్పి చేతులు పట్టుకుని వెళ్లిపోయారు. రాజీవ్ నాతో కన్నా ఆ రెండో అమ్మాయితో చనువుగా వున్నాడు. ఇదంతా దూరం నుంచీ గమనిస్తున్న వాళ్ల నాన్నగారు రాజీవ్‌ని పిలిచి ఏదో చెపుతున్నారు. రాజీవ్ చాలా ఆశ్చర్యంగా మొహం పెట్టడం స్పష్టంగా కనపడుతోంది. అట్టే ఆలస్యం చేయకుండా నా దగ్గరికి వచ్చి వెంటనే చెప్పేసాడు... "రమ్యగారు...మన ఇద్దరికి అలయన్సు చూస్తున్నా రని ఇప్పుడే తెలిసింది" అన్నాడు. నేను అదిరిపడ్డాను. నాకే అనుకుంటే ఇతనికి ఇంకా పెద్ద షాక్ అన్నమాట. ఇంకా ఇలా చెప్పసాగాడు... "క్షమించండి... ఇందాక నేను మాట్లాడుతున్న అమ్మాయిని ప్రేమిస్తున్నాను...ఇంకా మా పెద్దవాళ్లతో చెప్పలేదు. ఈ ప్రపోసల్ ఇంతటితో ఆపేద్దాం. మనం మంచి ఫ్రెండ్స్ అవ్వొచ్చు" అని చెప్పేసాడు. నాకు ఒక్కసారి ఎగిరి గంతేయాలనిపించింది. నేను బాగా రిసీవ్ చేసుకున్నాను. మిగతా పార్టీ అంతా సంతోషంగా గడిపేసి ఇంటికి చేరాము. రాగానే నాన్నగారితో ఈ విషయం చెప్పేసాను. చాలా డీసెంట్‌గా కట్ చేసేయమని అన్నాను. ఆయన ఇక తర్కించక, అప్పటికి వేరే సంబంధం గుర్చి మాట్లాడక ఊరుకున్నారు. ఆ రోజు హాయిగా నిద్ర పట్టింది.

నెమ్మదిగా నా పెళ్లి చూపుల రోజు రానే వచ్చింది. మా అత్తలిద్దరు నేను కట్టుకో వలసిన చీర, అలంకారం మీద పడ్డారు. నేను ఎవరి మాట వినకుండా చుడీదార్ వేసుకుని బయలుదేరాను. మాచిన్న చెల్లెలి కొడుకుది మొదటి సంవత్సరం పుట్టినరోజు ఫంక్షన్ ట్విన్ సిటీస్‌లో అత్యాధునికంగా ఉన్న ఫైవ్ స్టార్ హోటల్‌లో జరుగుతున్నది. మేము అక్కడికి చేరిన కాసేపటికి చిన్నత్త అమ్మనాన్నగారిని తీసుకెళ్లి ఎవరికో పరిచయం చేస్తోంది. దూరంగా నిలుచున్న నన్ను కూడా రమ్మని సైగ చేస్తే నేను అటు వెళ్లాను.

మర్నాడు లేవగానే చందుకి ఫోను చేసి సంగతంతా చెప్పేసాను. నాకు, చందుకి రెండు సంవత్సరాలే తేడా. ఈ రాజీవ్ సంబంధం తప్పినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని గ్రహించినట్టున్నాడు. వాడేమీ చిన్నవాడు కాదు. చెప్పాలంటే నాకన్నా కూడా మెచ్యూరిటీ ఎక్కువే. ఏమని అర్థం చేసుకున్నాడోగానీ చివర్లో మాత్రం ఈ సంగతులన్నీ సంజయ్ వాళ్లకి చెపుతానన్నాడు. వాడు నా మనస్సు గ్రహిస్తున్నా డనిపించి చాలా సంతోషం వేసింది.

మా ప్రయాణం రేపనగా తాతగారికి హఠాత్తుగా బి.పి. బాగా పెరిగి హాస్పటల్‌లో చేర్పించాల్సి వచ్చింది. తెల్లవారాక నార్మల్‌కి వచ్చింది. ఇక కంగారు లేదని. కానీ పెద్ద వయస్సు కాబట్టి రెండు రోజుల తర్వాత డిశ్చార్జ్ చేస్తామన్నారు. భయం లేదు కాబట్టి నాన్నగారు మాత్రం ఆ సాయంత్రం ట్రైనుకి బయలుదేరారు. అమ్మ, నేను మా టికెట్లు అప్పటికి క్యాన్సిల్ చేసుకున్నాం. అనుకోకుండా రెండోసారి నా ప్రయాణం ఆగిపోయింది. మరో రెండు రోజులకి తాతగారు క్షేమంగా ఇంటికి వచ్చారు. మాకు మళ్లీ వారానికి గానీ టికెట్లు దొరకలేదు. నాన్నగారు అమ్మతో రోజూ మాట్లాడుతూనే ఉన్నారు. నాకు సంజయ్ గుర్తురాని క్షణం లేదు. నా పెళ్లి సంబంధం తప్పిపోయిందని తనకి తెలిసుం టుంది కనుక కాస్త నిదానంగానే ఉంది. ఈ వారంలోనే సంజయ్ వాళ్ల కాలేజీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు జరుగుతాయని చందు చెప్పాడు.

మేము హైదరాబాదు వచ్చిన మూడు వారాలకి తిరుగు ప్రయాణం అయ్యాము. 'వినాయకుడి పెళ్లికి వేయి విఘ్నాలు' అంటారు కదా...నా విషయంలో అది అక్షరాలా జరుగుతోంది. మేము మా ఊరు చేరేసరికి సంజయ్ ఏదో కంపెనీ ఫైనల్ ఇంటర్వ్యూ కోసం బెంగుళూరు వెళ్లివున్నాడు. ఇంటర్వ్యూ బాగా చేసాడని, జాబ్ వచ్చేస్తే వారం, పది రోజుల్లో వెళ్లి చేరిపోవాలని వాళ్ల అమ్మగారు మాతో చెప్పారు. అనుకున్న ప్రకారం సంజయ్‌కి ఆ జాబ్ వచ్చేసింది. తను రేపు వస్తాడనగా మేము హైదరాబాదు నుంచీ తెచ్చిన స్వీట్స్ ఇద్దామని, అలాగే సంజయ్‌కి మంచి జాబ్ వచ్చినందుకు వాళ్ల అమ్మ, నాన్నలని అభినందిద్దామని వాళ్లింటికి వెళ్లాము.

సంజయ్ వాళ్లకి ఏకైక సంతానం. కాసేపు మాట్లాడాక వాళ్ల అమ్మగారు ఇలా అన్నారు.. టైము ఎక్కువ లేదని సంజయ్ రేపు ఫ్లయిట్‌లో వస్తున్నాడని, మరో పది రోజుల్లో సంజయ్‌తో పాటు ఆమె, అంకుల్ కూడా బెంగుళూరు వెళుతున్నారని, అక్కడ కంపెనీ వాళ్లు సంజయ్‌కి ఫ్లాట్ ఇస్తారని, కొన్నాళ్లు అక్కడే ఉండి వాళ్లబ్బాయికి అన్నీ సమకూర్చి వస్తామని చెపుతూ చివర్లో ఇలా అన్నారు, "యే ముఖ్యమైన విషయమైనా ఈ లోపే చేయాలి. లేదంటే మళ్లీ ఆరు నెలల వరకు సంజయ్‌కి సెలవు దొరకదు." అంటూ నా వైపు ఓరగా చూసారు. అమ్మ, నాన్నగారు పెద్దగా గమనించినట్లు లేదు కానీ నాకు ఆమె అన్న దాంట్లో శ్లేష యేదో ఉన్నట్టని పించింది. మేము ఇంటికి వచ్చేస్తుంటే నాన్నగారు

→

ఆఫీసు గురించి ఆంటీతో యేదో చెప్పటం మరచిపోయానంటూ, మమ్మల్ని వెళ్లమని ఆయన మళ్లీ వెనక్కు వెళ్లారు. ఇంటికి వచ్చాక కూడా ఆంటీ అన్నమాటే ఆలోచించసాగాను. ఆమె నన్ను ఉద్దేశించి అన్నారని ఎలా రూఢీ చేసుకోవడం? ఆ రోజు సంజయ్ తాళాల కోసం వచ్చినప్పటి సంఘటన జరిగి దాదాపు సంవత్సరమున్నర దాటింది. ఇంతవరకు మేమిద్దరం చాలా చనువుగా ఉన్నాం. చాలా కాలంఉన్నాం తప్ప మనస్సు విప్పి ఒకళ్లకొకళ్లంయేమీ చెప్పుకోలేదు. సంజయ్ రేపు రాగానే మాట్లాడేయాలి....కానీ ఎక్కడ, ఎలాగ అనే ఆలోచిస్తున్నాను.

నాన్నగారు వచ్చాక అందరం భోజనానికి కూర్చోబోతుంటే కాలింగ్ బెల్ మోగింది. చందు తలుపు తీయడానికి లేచాడు. ఈ టైములో యెవరా అని నేను వెళ్లాను. ఆశ్చర్యంగా ఆ వచ్చింది మా పెద్దమామయ్య, అత్త, మామయ్యకు ఆఫీసు పని పడిందని, శని-ఆది వారాలు కలిసాయని అత్తని తీసుకొచ్చానని చెప్పారు. తాతయ్య మొన్ననే డిశ్చార్జ్ అయ్యారు కదా...అత్తయ్య కూడా రావడం వింతగా అనిపించింది. చిన్నమామయ్య వాళ్లు తాతయ్య దగ్గర ఉన్నారని అమ్మతో వాళ్లు అనడం విన్నాను. చాలా కాలం తర్వాత మామయ్య, అత్త మా ఇంటికి రావడం సంతోషంగానే ఉన్నా, ఈ మధ్య మామయ్యకు నా పెళ్లి మాట తప్ప వేరే టాపిక్ ఉండట్లేదు. అందుచేత కాస్త భయం గానే ఉంది.

నా డిగ్రీ అయిన కొత్తలో ఒకసారి మా చిన్నాన్న వాళ్లందరూ వేసవి సెలవులకని వచ్చినప్పుడు మా పిన్ని తన చిన్న తమ్ముడికి సంబంధాలు చూస్తున్నారని...మన రమ్య అయితే బావుంటుందని మాట కదిపింది. ఆ విషయం నాన్నగారి వరకు వెళ్లే లోపే నాకు తెలిసింది. సంజయ్ అప్పుడింకా ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరంలో ఉన్నాడు. అయినా సరే తనకి ఈ విషయం చెప్పాలని.. అది ఎలాగో తెలీక ఒక ఉత్తరం రాసాను.

అంతా కలిసి భోజనాలు చేసాక కాసేపు కబుర్లు చెప్పుకుని నేను నా గదిలోకి వెళ్లిపోయాను. వాళ్ల మాటలు లీలగా వినపడుతూనే ఉన్నాయి. మళ్లీ యేదో సంబంధం గూర్చే అనుకుంటా...టీకి రమ్మంటే బావుంటుంది...అమ్మాయిని చూసుకుంటారు... ఫార్మాలిటీస్ యేమీ వద్దు...ఇలా వినపడుతున్నాయి. వెంటనే వెళ్లి అడుగు దామను కుని ఆ ప్రయత్నం విరమించుకున్నాను. యేదన్నా ఉన్నప్పుడు నాన్నగారు నాతో చెపుతారు...ఇప్పుడు తొందరపడి నేనే అడగటం ఎందుకనిపించింది. పైగా పెదమామయ్య వయస్సు పెద్దరికం. మా మంచిని కోరే మామయ్య మాటంటే నాన్న గారికి కూడా చాలా గౌరవం. వాళ్లు నాతో ఆ సంబంధం వివరాలు చెప్పేలోపే నేను సంజయ్‌తో మాట్లాడేయాలి అనుకున్నాను.

నా డిగ్రీ అయిన కొత్తలో ఒకసారి మా చిన్నాన్న వాళ్లందరూ వేసవి సెలవులకని వచ్చినప్పుడు మా పిన్ని తన చిన్న తమ్ముడికి సంబంధాలు చూస్తున్నారని...మన రమ్య అయితే బావుంటుందని మాట కదిపింది. ఆ విషయం నాన్నగారి వరకు వెళ్లే లోపే నాకు తెలిసింది. సంజయ్ అప్పుడింకా ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరంలో ఉన్నాడు. అయినా సరే తనకి ఈ విషయం చెప్పాలని...అది ఎలాగో తెలీక ఒక ఉత్తరం రాసాను. అందులో తనపై నా అభిప్రాయం ఎలా భలపడుతోందో...తన చదువు కూడా అయ్యాక నా పై తన ఇష్టం చెపుతాడని ఎదురు చూద్దామనుకున్నానని... అంత వరకూ వెయిట్ చేద్దామనుకున్నానని...ఇంతలో నాకు సంబంధాలు వస్తున్నాయి కనుక ఇలా ఉత్తరం రాస్తున్నానని ఉంది. ఇంతలో నాన్నగారికి మా పిన్ని ప్రపోజల్ నచ్చలేదు. నేనింకా చిన్నదాన్నని...మరో సంవత్సరం తర్వాత గానీ అసలు మ్యాచస్ చూడనని అనేసారు. అప్పుడు నేను సంజయ్‌కి రాసిన ఉత్తరం ఇంకా నా దగ్గరే ఉంది. అందులో మాటర్ ఈ రోజుకి కూడా సరిపోతుంది. రేపు మళ్లీ నాకు మాటలు రాకపోతే స్టాండు బై అని ఆ ఉత్తరం నా బీరువా నుంచీ తీసి బ్యాగ్‌లో పెట్టుకున్నాను. నెమ్మదిగా నిద్రలోకి జారుకున్నాను. మర్నాడు నేను లేచేసరికి ఎనిమిది కావస్తోంది. అప్పటికి నాన్నగారు, మామయ్య కూడా ఆఫీసులకి వెళ్లిపోయారు. చందు కూడా లేచి ఎక్కడికో వెళ్లినట్టున్నాడు. కాసేపటికి కూరలు, పళ్లు, తమలపాకులు లాంటివేవో బోలెడు కవర్లు పట్టుకొచ్చాడు. శనివారాలు ఆంజనేయస్వామికి ఆకు పూజ చేయిస్తూంటాము. ఆ మర్నాడు శనివారనమి తెచ్చినట్టు న్నాడు. వీడు ఇంత బుద్ధిమంతుడెప్పుడయ్యాడు అని కాసేపు ఆటపట్టించాను.

సంజయ్ ఫ్లయిట్ మధ్యాహ్నం రెండుకి. యేమి చెప్పి బయటికి వెళ్లాలి అని ఆలోచిస్తూండగా అమ్మే నన్ను పిలిచి, ''అత్తయ్యకి మంచి చీర యేదన్నా కొనాలి. నువ్వు బజారెళ్లి కొనుక్కొస్తావా'' అని అడిగింది. వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లు నేను గబగబా భోజనం ముగించి బయటపడ్డాను. ఒక బట్టల షాపు ఇంటికి దగ్గరే ఉంది. ఆటో నేరుగా ఎయిర్ పోర్ట్‌కే మాట్లాడి, దారిలో షాపు దగ్గర పది నిమిషాలు ఆగి, అత్తయ్యకు చీర కొనుక్కుని, ఎయిర్ పోర్ట చేరాను. అప్పటికే అనౌన్సుమెంట్ వినపడుతోంది. ఒక పది నిమిషాలకే ఫ్లయిట్ లాండ్ అయింది. ప్యాసింజర్లు ఒక్కొక్కళ్లే బయటికి వస్తున్నారు. దూరం నుంచే సంజయ్ కనిపించాడు. నేను చేయి ఊపే లోపే తనే నన్ను చూసాడు. గబగబా అతని వైపు నడిచాను. ఇద్దరం క్షణం సేపు ఒకళ్ల నొకళ్లం చూస్తూండిపోయాము. తనే ముందు తేరుకుని లగేజ్ తెస్తాను అంటూ వెళ్లాడు. లగేజ్ తెచ్చాక బయటికి వచ్చి టాక్సీ కోసం నిలబడ్డాము. అతనికి జాబ్ వచ్చినందుకు కంగ్రాచ్యులేషన్స్ చెప్పాను. తన ఇంటర్వ్యూ గురించి, ఆ జాబ్ గురించి చెపుతున్నాడు. నేను ఎయిర్ పోర్ట్‌కి వచ్చినందుకు అతను ఏమాత్రం ఆశ్చర్యపోలేదు. ఇంతలో టాక్సీ రావడంతో అడ్రసు చెప్పి ఎక్కి కూర్చున్నాము. టాక్సీ కదలగానే నేను నా బ్యాగ్‌లోంచి ఉత్తరం తీసి పట్టుకుని ఇలా అన్నాను, ''సంజయ్..యెప్పటినుంచో మనం మాట్లాడుకోలేదు. నాకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. మళ్లీ నువ్వు ఆరు నెలలకి గానీ రావు కదా...అందుకే...'' ఆపై ఎలా చెప్పాలో తెలీలేదు. ఆ ఉత్తరం మాత్రం ఇచ్చేసాను. అతి ఆశ్చర్యంగా మొహం పెట్టి ఆ ఉత్తరం అందుకున్నాడు. అది చదవ కుండానే జేబులో పెట్టేసుకుంటూ నా దగ్గరగా జరిగి నా భుజాలచుట్టూ చేయి వేసి దగ్గరకు తీసుకున్నాడు. నేను కూడా అతనికి హత్తుకుపోయాను. ''నాకు తెలియకపోతే కదా...'' అని మాత్రం అంటూ నా తలమీద ముద్దు పెట్టాడు.

ఇతనికి అసలు భాష అవసరమా అనిపించింది. ఆ రోజు మా ఇంట్లో నేను యేడినప్పుడు నన్ను అర్థం చేసుకున్న తీరు, మొన్న స్టేషన్‌లో కళ్లతో చూపించిన భావం...మరి ఇప్పుడు నన్ను దగ్గరికి తీసుకోవడం...నా మనస్సు పూర్తిగా చదవేయ గలడు తను. నాకే అన్నిటికీ కంగారు, మొహమాటం అనిపించింది. పరధ్యానంగా ఉన్న నేను టాక్సీ మా కాలనీలోకి తిరగడం గమనించలేదు. సంజయ్ డ్రైవర్‌తో మా ఇంటివైపు తిప్పమని చెప్పడంతో తెలివి వచ్చి సరిగ్గా జరిగి కూర్చున్నాను. మా సందు రాగానే నన్ను అక్కడే దించేయమని అడిగాను. తను అదేమీ పట్టించుకోకుండా



మా ఇంటి వైపు వెళ్లమన్నాడు. ఇంటి ముందు టాక్సీ ఆగాక నాతో తను దిగి టాక్సీకి డబ్బులిచ్చేసి వెళ్లిపోమన్నాడు. తను కూడా నాతో లోపలికి వస్తూండటంతో కంగారుగా యేదో అనేలోపు గుమ్మం దగ్గర మా మేనత్త కనిపించింది. వీళ్లెప్పుడు వచ్చారు అనుకుంటూ లోపలికి వెళ్లేలోపే చందు, మా మేనత్త పిల్లలు నా చేతులు పట్టుకుని గబగబా లోపలకి లాక్కెళ్లిపోయారు. హాలులోకి అడుగుపెట్టిన నేను శర్ప్రద్రష్టలా నిలబడి పోయాను. ముందుగా నా దృష్టి హాలు మధ్యలో పరచిన జంపఖానా మీద ఉన్న తమలపాకులు, పళ్లు, పూలు, పసుపు, కుంకుమ...వీటి మీద పడింది. అమ్మ, అత్తయ్య పట్టుచీరలు కట్టుకుని ఉన్నారు. సోఫాలు అన్నీ మూలకి జరిపేసున్నాయి. అక్కడ నాన్నగారు, పెదమామయ్య, మా మేనత్త భర్త, ఇంకా కొంతమంది కాలనీ వాళ్లతో పాటు సంజయ్ వాళ్ల అమ్మ, నాన్న కూర్చుని ఉన్నారు. నాకేమీ అర్థం కాలేదు. సంజయ్ వైపు చూసే సరికి తను మామూలుగా నవ్వుతున్నాడు. ఇంతలో నాన్నగారు, పెదమామయ్య లేచి వచ్చి సంజయ్‌ని విష్ చేసి కూర్చోమంటున్నారు. అమ్మ, మా మేనత్త వచ్చి నన్ను లోపలికి తీసుకెళ్లారు. లోపలికి వెళ్లగానే అమ్మవైపు చూసి "ఏంటమ్మా?", అని అడిగాను. అమ్మ సమాధానం చెప్పేలోపు అత్తకంగారు గా నా బీరువా నుంచీ పట్టుచీర, కొన్ని నగలు ఇచ్చి త్వరగా తెమలి వచ్చేయి. చాలా సేపటినుంచీ ఎదురు చూస్తున్నారు అంతా", అంటూ పని ఉందని అమ్మని కూడా తీసుకుని వెళ్లిపోయింది. నాకంతా అయోమయంగా ఉంది. జరుగుతున్నది మాత్రం శుభసూచకంగానే అనిపించ సాగింది. పదినిమిషాల్లో స్నానం చేసి తయారయ్యాను. అందరి ముందకు వెళ్లాలంటే చాలా భయంగా ఉంది. ధైర్యా నంతా కూడతెచ్చుకుని బయటకి వెళ్లాను.

సంజయ్ వాళ్ల అమ్మగారు వచ్చి నా జడలో పూలు తురిమి నన్ను తీసుకెళ్లి జంపఖానా మీద కూర్చోబెట్టారు. ఇంతలో సంజయ్ కూడా వాళ్లింటికి వెళ్లి వచ్చినట్టున్నాడు... బట్టలు వేరేవి వేసుకుని ఉన్నాడు. ఆ తర్వాత అరగంట మా తల్లిదండ్రుల సమక్షంలో, పెదమామయ్య వాళ్లం దరి ఆశీర్వాదంతో నాకు, సంజయ్‌కి నిశ్చితార్థం జరిగి పోయింది. సంజయ్ వాళ్ల అమ్మగారు నాకు పట్టుచీరతో పాటూ నక్లెస్ సెట్ కూడా పెట్టారు. అమ్మవాళ్లు సంజయ్‌కి గొలుసు పెట్టి బట్టలు ఇచ్చారు. చీర మార్చుకుని రమ్మంటే లోపలికి వచ్చిన నాకు అందులో నా కొలతలతో కుట్టివున్న మ్యాచింగ్ జాకెట్టు చూసేసరికి నా ఆశ్చర్యానికి అంతులేదు. కొత్తబట్టలతో ఉంగరాలు మార్చుకున్నాము. ఆరు నెలల తర్వాత పెళ్లి ముహూర్తం నిశ్చయించారు. పెద్దలందరి దగ్గరా ఆశీర్వా దాలు తీసుకున్నాం. అమ్మ వాళ్లు సంజయ్ వాళ్ల అమ్మ, నాన్నలకి కూడా బట్టలు పెట్టారు. నాన్న గారు కాఫీలు, టిఫిన్లు యేర్పాటు చేసారు. అంతా తాంబూలాలు తీసుకుని వెళ్లారు. సంజయ్ వెళుతూ రేపు కలుసా నని నాతో చెప్పి వెళ్లాడు.

అంతా వెళ్లాక నాన్నగారు "హ్యాపీ ఆ తల్లీ", అని అడిగారు. నాకు చాలా ఏడుపు వచ్చేసింది. అసలు ఎలా ఇదంతా జరిగిందిఅ ని అడిగాను. "అమ్మ, నువ్వు హైదరాబాదులో ఉండగా నీ గదిలో యేదో కావాల్సి వెతుకుతుంటే నువ్వు సంజయ్‌కి రాసిన ఉత్తరం దొరికింది...చదవాలా వద్దా అని ఆలోచిస్తూనే చదివాను. అమ్మకి ఫోను చేసి మాట్లాడాను. నువ్వు వచ్చాక నిన్ను అడుగుదామనుకున్నాము. ఇంతలో సంజయ్ క్యాంపస్ ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయ్యాక నన్ను కలిసి నీ విషయం మాట్లా డాడు. అప్పటికే వాళ్లింట్లో చెప్పాడుట. నీకు సర్ప్రైజ్ ఇద్దామని నిశ్చితార్థం ఈ రోజుకే యేర్పాటు చేసాము". అని చెపు తుండగానే అమ్మ అందుకుని, "అందుకే నిన్ను చీర కొనమని బయటికి పంపాను. నిన్నరాత్రి ఆంటీ నీకు 'హింటు' ఇచ్చారు కూడా... సంజయ్ వెళ్లేలోపే ముఖ్యమైనవి చేయాలి అని. నువ్వు సంజయ్ కలిసి రావడం మాకు కూడా సర్ప్రైజ్" అనింది.

ఎంతటి అదృష్టం పిల్లల మనసు తెలుసుకుని అన్నీ సమకూర్చే తల్లిదండ్రులు ఉడటం. సంజయ్ కూడా...చిన్నప్పటి నుండీ రిజర్వుడ్‌గా ఉంటూనే నా మనస్సు ఎంత బాగా తెలుసుకున్నాడో."మనింటికి వచ్చినవాళ్లు నచ్చారా" అని మామయ్య అడిగే సరికి నాకు సిగ్గు ముంచుకొచ్చింది. "నాకు ఎప్పుడో తెలుసక్కా," అని చందు హడావిడి చేసాడు.

మరో ఆరు నెలలలో నేను, సంజయ్ దంపతులమయ్యాము. మా తొలి రాత్రి నేను సంజయ్‌కి చెప్పిన మొదటి మాట" ఈ రోజు నుంచీ మౌనమే నీ భాష పాలసీ క్యాన్సిల్' అని మనస్సు విప్పి చెప్పడం ఉత్తమమైన పద్ధతి.

కాలింగ్ బెల్ మ్రోగడంతో గత స్మృతుల నుంచీ బయటికి వచ్చి తలుపు తీసాను. ఎదురుగా కొరియర్ వాడు. ఈ సంజయ్ ఎప్పుడూ ఏదో ఎలక్ట్రానిక్స్ కొంటూనే ఉంటారు అనుకుంటూ సంతకం పెట్టాను. కానీ కొరియర్ వాడు ఒక కవరు మాత్రం ఇచ్చి వెళ్లిపోయాడు. లోపలికి వచ్చి అది తెరిచి చూస్తే ఇంకేముంది...మా సిటిజన్ షిప్ ఇంటర్వ్యూకి అపాయింటుమెంట్ లెటర్ అది. వెంటనే ఫోను దగ్గరికి పరిగెట్టి సంజయ్ నంబర్ డయల్ చేసాను.

డిసెంబరు నెల...ఈ పాటికి న్యూయార్క్‌లో ఎంతో చలిగా ఉండి ఉంటుంది. పిల్లలు స్కూళ్లకి వెళ్లారు... సంజయ్‌తో కాదు. కారు డ్రైవర్ వెళ్లి దించి సాయంత్రం మళ్లీ తీసు కొస్తాడు. అత్తయ్య, మామయ్య టిఫిన్లుతిని టి.వి. చూస్తు న్నారు. సంజయ్ కూడా ఆఫీసుకి బయలె దేరుతున్నారు. వంటకి ఏర్పాటు చేస్తుంటే అత్తయ్యగారు "కూరలు తరగనా రమ్యా", అంటూ నాకు సహాయం చేయడానికి వచ్చారు. అమ్మ, నాన్న ఈ పూట ఊరు నుండీ వస్తున్నారు. చందు, భార్య, కొడుకు ఒక వారం తర్వాత వచ్చి రెండు రోజులుండి అమ్మ వాళ్లని తీసుకుని వెళతారు. మేము ఇప్పుడు బెంగుళూరులో స్థిరపడ్డాము. పిల్లలు ఇక్కడి వాతావరణా నికి, స్కూళ్లకి, సంజయ్ ఆఫీసులో పనికి ఇప్పుడిప్పుడే అలవాటు అలవాటు పడుతు న్నారు. అత్తయ్య, మామయ్యలకు మారాక ఇచ్చిన సంతోషాన్ని చూస్తే మేము తీసు కున్న నిర్ణయం ఎంత సరి అయినదో తెలు స్తోంది. అమెరికాలో సిటిజన్లు అయ్యే వరకు ఉండటం వెనక ఉంజయ్ ఉద్దేశం ఇప్పుడు స్పష్టమయింది. మా పిల్లలు అక్కడ పుట్టిన వాళ్లు... పెద్దవాళ్లయ్యాక అక్కడికే వెళ్లిపోవచ్చు.

మా వృద్ధాప్యంలో వాళ్ల దగ్గరిలో ఉండటం కోసమేనని తెలిసింది. ఈ రోజుకి సంజయ్ మౌనంగానే ఉంటారు. మాటలు లేకుండా అతని మనస్సు అర్థం చేసుకోవడం ఇన్నాళ్లకు నాకు అలవాటై పోయింది. నేను మాత్రం మా పెళ్లి అయిన మరుక్షణం నుంచే మౌన భాష రద్దు చేసుకున్నాను. ●